Estd. 1938
ఆంధ్రప్రభ
Andhraprabha
Journalism first
స్మార్ట్ ఎడిషన్
After Noon 2 pm
శనివారం 28-10-2023
తెలంగాణ • ఆంధ్రప్రదేశ్

తెలంగాణ రాష్ట్రంలో ఈ తొమ్మిదిన్నరేళ్లలో కరువు లేదు.. కర్ఫ్యూ లేదన్నారు మంత్రి కేటీఆర్. శనివారం ఉదయం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో పలు అంశాలపై మాట్లాడారు. దేశానికే తెలంగాణ దిక్సూచిగా మారిందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యత సాధించామన్నారు. పల్లెలు, పట్టణాల్లో గణనీయమైన ప్రగతి తీసుకొచ్చినట్టు చెప్పారు.

# దేశానికే.. మోడల్




## కరువు లేదు.. కర్ఫ్యూ లేదు

- అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యత సాధించాం
- పల్లులు, పట్టణాల్లో గణనీయమైన ప్రగతి
- ఐటీ ఎగుమతులగ 400శాతం పెరిగాయి

సాగునీటి రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

- మిషన్ భగీరథతో తాగునీటి ఇబ్బందులు దూరం
- 58 ఏండ్లు అధికారం ఇస్తే కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలి
- కేంద్రంలో అధికారం ఉన్నా, బీజేపీ ఇచ్చింది శూన్యం

మీట్ ది ప్రెస్‌లో బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు

2



# టెంపరేచర్లు.. తగ్గినయ్

## చల్లటి గాలులు వస్తున్నయ్

- హైదరాబాద్, రంగారెడ్డిలో గజ గజ
- 11 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- తెలంగాణను వణికిస్తోన్న చలి..
- మూడు రోజులపాటు వణుకుడే
- పిల్లలు, వృద్ధులు జాగ్రత్త అంటున్న డాక్టర్లు

3

తెలంగాణలో చలి తీవ్రత పెరిగింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. శనివారం తెల్లవారుజామున కనిష్ఠంగా 11.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ మేరకు హైదరాబాద్, మల్కాజిగిరిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో మూడురోజులపాటు చలిగాలుల తీవ్రత కొనసాగుతుందని వాతావరణశాఖ తెలిపింది.



# కాంగ్రెస్.. రీ ఫ్రెష్!

## కొత్తవారికే ప్రాధాన్యం

- అభ్యర్థుల్లో కదనోత్సాహం
- కొత్తోళ్లకే ప్రాధాన్యం
- గెలుపే లక్ష్యంగా ఎంపిక
- సంప్రదాయానికి భిన్నం..
- బల నిరూపణకు సై

3

దాదాపు శతాబ్దం కాలం దాటిన కాంగ్రెస్ పార్టీ చరిత్రలో వృద్ధ సింహాలు ఎన్ని ఉన్నా.. వాటన్నింటినీ పక్కకి నెట్టి ఆ పార్టీ గెలుపే లక్ష్యంగా దూసుకు పోతోంది. అందుకు తాజాగా విడుదలైన రెండో విడత అభ్యర్థుల జాబితా సజీవ సాక్ష్యంగా నిలిచింది. దశాబ్ద కాలం గడిచిన తర్వాత కాంగ్రెస్ లో "రీ ఫ్రెష్" మెంట్ కనిపిస్తోంది. దీంతో విజయమే లక్ష్యమని చేరిన అభ్యర్థుల్లో కదనోత్సాహం ఉరకలేస్తోంది. కొన్ని కీయల స్థానాల్లో సాంప్రదాయానికి భిన్నంగా కొత్తోళ్లకే ప్రాధాన్యత కల్పించారు. ఈ సారి తాడో, పేడో తేల్చుకుందామని అధికారమే లక్ష్యంగా ఎంపికపై కసరత్తు జరిగినట్లు స్తాస్తమవుతోంది. ఈ క్రమంలో లోకల్ సెంటిమెంట్ ను కూడా పట్టించుకోలేదు. దీంతో నానా తంటాలు పడి టిక్కెట్ సాధించుకున్న అభ్యర్థులు బల నిరూపణ కు సై అంటూ ప్రజా క్షేత్రంలో అడుగుపెట్టారు.

- హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో

# ₹70 దాటిన కేజీ ఉల్లిగడ్డ

## దిగుబడి తగ్గడమే కారణం

- టమాట ధరలూ పెరుగుతాయంటున్న వ్యాపారులు
- నింగినంటి నిత్యావసర ధరలు
- గగ్గలో పెడుతున్న సామాన్య జనం
- ఢిల్లీలో కూరగాయల ధరలు మరీ ఘోరం
- హైదరాబాద్‌లోనూ పెరుగుతున్న రేట్లు

5



ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడంతో సాధారణ, మధ్యతరగతి ప్రజలు చుక్కలు చూస్తున్నారు. వాటికి ఉల్లిగడ్డ ధర కూడా తోడవడంతో వంటింట్లో పొయ్యి వెలిగించాలంటే ఆలోచిస్తున్నారు. మొన్నటిదాగా కిలో రూ.20నుంచి30 పలికిన ఉల్లిగడ్డ ధర ఇప్పుడు ఏకంగా రూ.80కి చేరింది.



3

# హెచ్‌సీఏలో.. గోల్‌మాల్

## టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి ఫండ్స్

- అజారుద్దీన్ అక్రమాలకు పాల్పడ్డట్టు కేసు
- ముందస్తు బెయిల్‌కోసం అజార్ పిటిషన్



# అదంతా.. నా వల్లే!

## 1995లో నేనే కేసీఆర్‌కు మంత్రి పదవి ఇప్పించా..

- అప్పట్లో కేసీఆర్‌ని మంత్రిని చేసింది నేనే
- పాలేరులో పార్టీ శ్రేయస్సు కోసమే పోటీ చేశా
- తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు

3

తెలంగాణ సీఎం కేసీఆర్‌కు 1995లో తానే మంత్రి పదవి ఇప్పించానని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కానీ ఈ సంగతి మర్చిపోయి.. తనపైనే కేసీఆర్ దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది దురదృష్టకరం అని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు.

2



# గౌరమ్మకు లాలింపు!

## మల్లన్న స్టైలే వేరు

- వృద్ధురాలిని చంటి పిల్లలా ఒడిలో కూర్చొబెట్లుకున్న మంత్రి మల్లారెడ్డి

లీడర్లలో మంత్రి మల్లారెడ్డి స్టైలే వేరు. ఆయన ఏది చేసిన అందరికంటే కాస్త డిఫరెంట్‌గా చేస్తుంటారు. అయితే ఇదేమీ ప్లాన్ ప్రకారం కాకున్నా.. అప్పటికప్పుడు ఆయన చేష్టలు కాస్త అందరినీ నవ్వింపజేస్తూ.. వైరల్ అవుతుంటాయి. ప్రచారంలో భాగంగా వార్డుల్లో తిరుగుతున్న మంత్రి మల్లారెడ్డి ఓ వృద్ధురాలిని తన ఒడిలో కూర్చోబెట్టుకుని ఇలా లాలించడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.